# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 329 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.28.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణపై ఉత్కంఠకు తెరపడింది



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ మార్చి 27**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద సుమారు నాలుగైదులక్షల మందితో సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు అనుసంధానంగా, అనువుగా ఉండే ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. వరుస ఓటముల నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లోని నైరాశ్యాన్ని తొలగించేందుకు భారీ స్థాయిలో రజోత్సవ వేడుకలు నిర్వహించాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించారు. ఏప్రిల్ 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో ప్లీనరీ నిర్వహించాలని, 27న వరంగల్‌లో సుమారు ఐదు లక్షల మందితో భారీ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## అసెంబ్లీ సీట్ల డీలిమిటేన్ కావాలి తెలంగాణ అసెంబ్లీ తీర్మానం



**హైదరాబాద్, నిమోస్ న్యూస్ మార్చి 27**

దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ వద్దని కానీ తెలంగాణలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచాలని శాసనసభలో తీర్మానం చేశారు. జనాభా ప్రాతిపదికన లోక్ సభలో డీలిమిటేషన్ చేపడితే రాష్ట్రాల మధ్య వైషమ్యాలు వస్తాయని అన్ని పార్టీలతో సంప్రదింపులు చేసిన తర్వాత ప్రక్రియ చేపట్టాలని తీర్మానం చేశారు. గతంలో పాతికేళ్ల వరకూ లోక్ సభ సీట్లను మార్చకుండా రాజ్యాంగ సవరణ చేశారని ఇప్పుడు కూడా అలా చేయాలని తీర్మానంలో కోరారు. కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్రమంత్రులు చెబుతున్నారు. అందుకే ఈ సభలో తీర్మానం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ చట్టాలను పక్కగా అమలు చేశాయని కానీ ఉత్తరాదిలో మాత్రం జనాభా పెరిగిందన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియను భాగస్వాములతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు, ఇతర ప్రజాస్వామ్యవాదులతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత డీలిమిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తీర్మానంలో పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, పార్లమెంటరీ నియోజకవర్గాపై నిర్ణయం తీసుకోవాలన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం, తాజా జనాభా లెక్కల ప్రకారం, రాష్ట్ర అసెంబ్లీలో సీట్ల సంఖ్యను మాత్రం వెంటనే 119 నుంచి 153కి పెంచాలని అసెంబ్లీ తీర్మానించింది. దీని కోసం అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్రాన్ని కోరారు. ఎంపీ సీట్లు మార్చకుండా.. అసెంబ్లీ సీట్లే మార్చాలని తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేయడం కాస్త భిన్నంగా ఉంది.

## స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ కు పరమేసు బయోటెక్ లిమిటెడ్ రూ.50 లక్షల విరాళం

### మంత్రి నారా లోకేష్ ను కలిసి చెక్ అందజేత



**అమరావతి నివాస్ న్యూస్ మార్చి 27**

అమరావతిః కార్పోరేట్ సామాజిక బాధ్యత కింద స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ కు పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన పరమేసు బయోటెక్ లిమిటెడ్ రూ.50 లక్షల విరాళం అందజేసింది. ఈ మేరకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద స్వరూప్ అదవానీ ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి చెక్ అందజేశారు. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు, విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ కు విరాళం అందజేసిన పరమేసు బయోటెక్ లిమిటెడ్ ప్రతినిధులను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు.

## పి 4 చంద్రబాబు లక్ష్యం పెద్దది కానీ అర్ధమయ్యేది ఎంత మందికి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 27**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 అనే కాన్సెప్ట్ ను ఎన్నికల ముందు నుంచీ చెబుతున్నారు. ఈ ఉగాది నుంచి అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దానికి " మార్గదర్శి – బంగారు కుటుంబం" అని పేరు పెట్టారు. ఇది ప్రభుత్వ పథకం కాదు. ప్రభుత్వం నుంచి పైసా మంజూరు చేయాల్సిన అవసరం లేదు. డబ్బు ఉన్న వాళ్లు.. డబ్బు లేని పేద కుటుంబాలకు అండగా ఉండటం అన్న కాన్సెప్ట్ మీద దీన్ని సిద్ధం చేశారు. ఆ ప్రకారం పేదల్ని నమోదు చేశారు. ఇప్పుడు మాకు డబ్బులున్నాయి.. ఆదుకుంటాం అని ముందుకు వచ్చే వారిని ఎంపిక చేసి ఆయా కుటుంబాలను దాదాపుగా దత్తత ఇస్తారు.

ఈ స్కీమ్ కాన్సెప్ట్ ఎంత మందికి అర్థమవుతుంది ?

ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశం పేద కుటుంబాలను పెద్ద కుటుంబాలు పోషించాలని కాదు. ఆ కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగుపరిచేలా సాయం చేయడం. అంటే ఆయా కుటుంబాల్లో చదువుకునేవారు ఉంటే వారికి అవసరమైన సాయం చేయడం.. స్కిల్స్ తగ్గ పని చేయని వాళ్లు ఉంటే దానికి తగ్గ ఉపాధి కల్పించడం.. ఓ రకంగా చెప్పాలంటే.. గైడెన్స్ ఇవ్వడం. సరైన దారిలో ఆ కుటుంబాన్ని పయనించేలా చేసి అభివృద్ధి చెందేలా చేయడం. ఈ క్రమంలో కొంత మంది చదువులకు..ఇతర అవసరాలకు ఆర్థిక సాయం చేయవచ్చు. కానీ ఆ పేద కుటుంబాలు.. తమను ఇక ఆ పెద్ద కుటుంబాలు పోషిస్తాయని అనుకునే అవకాశం ఉంది. అక్కడే అసలు సమస్య వస్తుంది.

పథకాలకు అలవాటు పడిన ప్రజల్ని మార్చడం కష్టం !

చాలా సినిమాల్లో ఇప్పటికే అనేక సార్లు విమర్శనాత్మకంగా ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి చర్చించారు. ఓ నిరుపేద కుటుంబానికి.. ఇల్లు వస్తుంది..రేషన్ వస్తుంది.. నెలకు పింఛన్ వస్తుంది.. మళ్లీ వివిధ పథకాల నిధులు వస్తాయి. ఉద్యోగం లేకపోయినా.. పని చేయకపోయినా ఆ కుటుంబానికి ఢోకా ఉండదు. కానీ పని చేసుకునేవాడు మాత్రం రోజంతా కష్టపడి పన్నులు కట్టాల్సి వస్తుంది. అంటే పథకాలకు అలవాటుపడిపోయిన వారు పనులు చేయడానికి ఆసక్తి చూపించారు. వారు ఎదిగేందుకూ ఆసక్తి చూపించరు. అలాంటి వారిని ఈ %ూ%4 ద్వారా వృద్ధిలోకి తీసుకురావాలన్న ప్రయత్నం ఎంత మేర సక్సెస్ అవుతుందన్నది చర్చనీయాంశమే.

చంద్రబాబు ఆలోచన ఉత్తమం– ఫలితాలు అలాగే ఉంటే సామాజిక అభివృద్ధి

చంద్రబాబు ఆలోచన అత్యుత్తమంగా ఉంది. పేదరికం అనేది శాపం. ఉచితంగా వచ్చేదాని మీద ఆధారపడకుండా సొంతంగా సంపాదించుకుంటూ పోతే అభివృద్ధి పెద్ద విషయం కాదు. కానీ చిన్న చిన్న జబర్దస్త్ ఆర్టిస్టులు వస్తున్నారంటే.. పోలోమంటూ వచ్చి వారిని చూసి.. రోడ్డంతా జామ్ చేసి పోయే వాళ్లు ఉన్న సమాజంలో.. చంద్రబాబు ఆలోచనను అర్థం చేసుకుని తాము అభివృద్ధి చెందేందుకు..ఎదిగేందుకు చంద్రబాబు డబ్బులన్నవాళ్లను నిచ్చెనలుగా పెడుతున్నాడని ..దాన్ని ఉపయోగించుకోవాలని అనుకునేవారు ఎందురు ఉంటారు?. అందుకే ఆ కాన్సెప్ట్ ను.. ముందుగా పేదలకు ఆదుకునేందుకు ముందుకు వచ్చేవారికి కాకుండా.. పేదలకు అవగాహన కల్పించేలా చేయాలి. లేకపోతే ఉన్నతమైన ఆలోచన నిర్వీర్యం అయిపోతుంది.

## పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 2 7**

మంత్రులు, జిల్లా నేతలు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు.

## హరీశ్‌రావుపై స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 27**

సభ నియమాలకు విరుద్ధంగా ఫొటోలు తీసిన హరీశ్ రావుపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి! ప్రజలకు నిజాలు తెలియజేయడం మా బాధ్యత.

## హైకోర్టుకు చేరిన నల్గొండ జిల్లా నకిరేకల్ టెన్త్ పేపర్ లీక్ వ్యవహారం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 27**

హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పదో తరగతి విద్యార్థిని ఝాన్సీ లక్ష్మి అధికారులు, ఆకతాయిల తప్పిదానికి తనను బలిచేసారంటూ పిటీషన్‌లో ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థిని ఝాన్సీ లక్ష్మి పేపర్ లీక్ ఘటనలో ఝాన్సీ లక్ష్మి భాద్యురాలిని చేస్తూ డిబార్ చేసిన విద్యాశాఖ అదికారులు తన డిబార్‌ను రద్దుచేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన విద్యార్థిని విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈఓ, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ ప్రతివాదులుగా పేర్కొన్న విద్యార్థిని ఝాన్సీ లక్ష్మి ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు హైకోర్టు ఆదేశాలు జారీ.

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ డిస్మిస్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 27**

వంశీ బెయిల్ పిటిషన్ డిస్మిస్ చేసిన విజయవాడ కోర్టు టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గాఉన్న వల్లభనేని వంశీ ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్న వల్లభనేని వంశీ.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీకి యూజీసీ గుర్తింపు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్**

మార్చి 2 హైదరాబాద్ నగరం కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ( యు జి సి) గుర్తింపు ఇచ్చింది. ఈ గుర్తింపుతో ఈ విశ్వవిద్యాలయంలో డిగ్రీ చదువుకుంటున్న విద్యార్థినుల సర్టిఫికేట్లపై అధికారికంగా వర్సిటీ ముద్ర పడనుంది. యూనివర్సిటీ ప్రారంభమై మూడేళ్లు పూర్తి కావస్తున్నా.. యూజీసీ గుర్తింపు రాకపోవడంతో డిగ్రీ పూర్తి చేయనున్న విద్యార్థినులకు ఉస్మానియా విద్యాలయంలో చదివినట్లుగా మార్కుల జాబితా వచ్చేది. ఈ క్రమంలో ఈ అంశాన్ని ఇంఛార్జ్ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో గత డిసెంబరులో జరిగిన శాసనసభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి ఈ ఏడాదిజనవరిలోప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. అనంతరం యూనివర్సిటీ అధికారులు యూజీసీ అధికారులకు లేఖ రాయగా వివరాలన్నింటినీ పరిశీలించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మార్చి 26న (బుధవారం)గుర్తింపు పత్రాన్ని ఈ–మెయిల్ ద్వారాపంపించింది. మహిళా విశ్వవిద్యాలయానికి యూజీసీ గుర్తింపు లభించడంతో పరిశోధక విద్యార్థులకు పీహెచ్‌డీ చేసే అవకాశం లభించినట్లయింది. త్వరలో పీహెచ్డీ ప్రవేశాలకు యూనివర్సిటీ అధికారులు నోటిఫికేషన్ జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు, దూరవిద్యా విధానం, విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులు ప్రవేశపెట్టాలంటే మాత్రం యూజీసీ అనుమతులు తప్పనిసరి. దీంతో న్యాక్ గుర్తింపు సాధ్యమైనంత వేగంగా పొందాలంటూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధికారులు షరతులు పెట్టారు. తాజాగా, గుర్తింపులభించడంతో విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళన తొలగిపోయింది. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సీ సంప్లన్ నిధుల నుండి సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం ఉజ్జెల్లి లో యుపిఎస్ పాఠశాల నుండి ఎస్సీ బల్ల పెద్ద బలప్ప ఇంటి వరకు రోడ్డు శాంక్షన్. అవడం జరిగింది 115 మీటర్లు బడ్జెట్ 5 లక్షలు ఈ కార్యక్రమములో ఈఎక్స్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ఈఎక్స్ సర్పంచ్ రంగారెడ్డి ఈ ఎక్స్ సర్పంచ్ లక్ష్మమ్మ కొడుకు తయప్ప పంచాయితీ సెక్రటరీ నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొనాచారి సోమలింగం కొటిక వెంకటేష్ కోటిక రాజు అశోక్ లక్షుమన్ బీజేపీ అంజప్ప జీప్ హన్మంతు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ మధు, నేరడగం సూతారి కృష్ణయ్య బొప్పలి వెంకటేష్ కబంధ బస్వరాజు ఎదేపల్లి ఆంజప్ప ఆనంపాలి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి కొడాలి నాని హెల్త్ అప్డేట్



ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 2 7

నేడు ఏఐజి నుంచి డిశ్చార్జ్ కానున్న కొడాలి నాని కొడాలి నాని కి నిర్వహించిన హెల్త్ టెస్టుల్లో గుండె కవాటాల్లో క్లాట్లు ఉన్నట్లు గుర్తింపు క్లాట్లకు సంబంధించి అంత అత్యవసరంగా చికిత్స చేయించుకోవాల్సిన అవసరం లేదని సూచించిన వైద్యులు స్టంట్ లు వేయడమా, బైపాస్ సర్జరీ చేయడమా అనేదానికి సంబంధించి ఇంకా నిర్ణయించుకోని కొడాలి నాని సెకండ్ ఒపీనియన్ కోసం ఇతర హాస్పిటల్స్ సంప్రదింపు సెకండ్ ఒపీనియన్ తరువాత ఉగాది తరువాత పూర్తిస్థాయి చికిత్స చేయించుకోనున్న కొడాలి నాని.

# పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి. టీఎస యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు డిమాండ్.






నివాస్ న్యూస్ కొత్తగూడెం

టీఎస్ యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి సభ గురువారం నాడు టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ నందు జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతి సభలో ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు హాజరై మాట్లాడుతూ...అప్పారి వెంకటస్వామి తన జీవితమంతా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు వచ్చాయని తెలిపారు. ఈ సభలో ఉద్యోగుల సమస్యలను ప్రస్తావిస్తూ.. ఉపాధ్యాయ ఉద్యోగులకు వెంటనే పిఆర్సిని విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని,రిటైర్ అయిన ఉపాధ్యాయుల కు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలను వెంటనే విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు ఎంరాజయ్య,జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి ఎం పద్మారాణి ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్,డి.దాసు, వివిధ మండలాల బాధ్యులు ఎం రామ్దాస్, వి.బాలకృష్ణ, బి. వీరు,ఏ.వీరన్న,ఎం.రాజేశ్వర రావు, జి నాగేశ్వరరావు, బి.రామచందర్,నరసింహా రావు,సకినం బాలకృష్ణ, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 20 మంది విద్యార్థినులకు అస్వస్థత

మందస (శ్రీకాకుళం జిల్లా) : శ్రీకాకుళం జిల్లా మందస మండలంలోని జి.ఆర్ పురం కెజిబివిలో కలుషిత ఆహారం తిని 20 మంది విద్యార్థినులు గురువారం అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. విద్యార్థినుల కథనం ప్రకారం%ౌ% కెజిబివిలో 198 మంది విద్యార్థినులు చదువుతున్నారు. బుధవారం రాత్రి భోజనం అనంతరం ఇద్దరు విద్యార్థులకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. గురువారం ఉదయం వారికి పెరుగన్నం పెట్టి%ౌ% మిగతా విద్యార్థినులకు మెనూలో భాగంగా ఉప్మా పెట్టారు. మధ్యాహ్నం విద్యార్థినులందరూ భోజనం చేశారు. కొద్దిసమయం తర్వాత 20 మంది అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు కావడంతో వెంటనే ఎస్ఓ వసంతి 108లో వారిని హరిపురం సిహెచ్సికి తరలించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో వైద్య పరీక్షల అనంతరం 17 మందిని డిశ్చార్జ్ చేశారు. మరో ముగ్గురు విద్యార్థినులను వైద్య పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాత డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థినుల తల్లిదండ్రులు, తహశీల్దార్ ఎస్.హైమావతి, ఎంఇఒ లక్ష్మణరావు సిహెచ్సికి చేరుకున్నారు

# రైతులకు శుభవార్త..ఆ డబ్బులు జమ అవుతున్నాయని ప్రభుత్వం ప్రకటన




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 27

తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇప్పటి వరకు 3 ఎకరాల్లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులను జమచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా 3 ఎకరాల నుంచి 4 ఎకరాల మధ్య భూమి ఉన్న రైతుల ఖాతాల్లో జమ చేసింది.

# ఏపీలో రిజిస్ట్రేషన్ శాఖలో కీలక మార్పులు

## ఇక ఆఫీస్ బయట పడిగాపులు అవసరం లేదు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 27

ఏపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో కొత్త మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇక నుంచి రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిరీక్షించే అవసరం లేకుండా ముందుస్తుగా స్లాట్ బుకింగ్ విధానం అమలు చేయనుంది. మొన్నటి వరకు భూముల రిజిస్ట్రేషన్ కోసం వెళ్తే గంటల తరబడి వెయిటింగ్ చేయాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు వెయిటింగ్ చేయకుండా రిజిస్ట్రేషన్ సమయానికి వెళ్తే సరిపోతుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సదుపాయం అమల్లోకి రానుంది.

# స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లుకు సన్మానం



నివాస్ న్యూస్ కొత్తగూడెం

హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ న్యాయవాది మెండు రాజమల్లు స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా కొత్తగూడెంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐ.ఎల్.పి.ఎ.రాష్ట్ర బాధ్యులు మారపాక రమేష్ కుమార్, టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ యుగంధర్ నాయుడు శుభాకాంక్షలు తెలిపి మెండు రాజమల్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎల్. పి. ఎ. నాయకులు చిన్నికృష్ణలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి నూకలు చెల్లాయి: ఎమ్మెల్యే తాటిపర్తి

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి నూకలు చెల్లినట్టేనని ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ అన్నారు. గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీకి బలం ఉన్నప్పటికీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వ్యక్తిగత స్వార్థానికి వెళ్లి తమ సభ్యులను చీల్చేందుకు కుట్రపన్ని జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో ఎత్తులకు పైఎత్తులు వేశారని ఆరోపించారు. అయితే వారి ఎత్తులను చిత్తులు చేసి మూడు మండలాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించా రని పేర్కొన్నారు. ఈ విజయం స్ఫూర్తితో జరగనున్న ప్రతి ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. త్రిపురాంతకం మండలంలో ఆళ్ల ఆంజనేయరెడ్డిని దెబ్బ తీసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశారని అన్నారు. తమ పార్టీ సభ్యుడైన యల్లారెడ్డిని టిడిపికి అనుకూలంగా మార్చుకొని ఎంపీపీ పదవి ఆశ చూపి అతని చేత లక్షలు ఖర్చు చేయించారని చెప్పారు. తాను యల్లారెడ్డికి ఎన్నోసార్లు నచ్చచెప్పానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతా లకు కట్టుబడి పనిచేయాలి తప్ప వ్యతిరేకంగా వ్యవహ రించకూడదని చెప్పినట్లు తెలిపారు. అయినా టిడిపి ఇన్చార్జి మాటలు విని మోసపోయాడని తెలిపారు. ఈ క్రమంలో యల్లారెడ్డికి సీనియర్ నాయకుడైన కోట్ల సుబ్బారెడ్డి కూడా సహకరించడం సిగ్గుచేటు అన్నారు. కోట్ల సుబ్బారెడ్డికి పార్టీ ఎంతో చేసిందన్నారు. అయినా ఈరోజు జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేయడం దుర్మార్గమన్నారు. అతనిపై కూడా పార్టీ క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఓటు వేసేందు కు వచ్చిన సుజనను సైతం చెయ్యత్తకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. దీనికి తోడు ఆళ్ల ఆంజనేయరెడ్డి భార్య సుబ్బమ్మ ఎంపీపీగా గెలవకుండా ఆంజనేయరెడ్డిపై తప్పుడు కేసులు బనాయించి ఎన్నికలకు నాలుగు రోజులకు ముందు అరెస్టు చేసి రిమాండ్లో ఉంచటం నీతిమాలిన రాజకీయాలకు పరాకాష్టగా మారిందన్నారు.

# విద్యార్థుల ప్రతిభాపాటవాలు అభినందనీయం

## విద్యా కదంబంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన జిల్లా విద్యా కదంబంలో జిల్లాలోని 33 కాంప్లెక్స్ లను ఎంపిక కాబడిన పాఠశాలలు యంగ్ ఆరేటర్స్ కబ్ల్, ఆంగ్ల పఠనం, గణిత సామర్థ్యాల ప్రదర్శన కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ వివిధ పాఠశాలలను ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ముడుమాల విద్యార్థులు తయారు చేసిన సోలార్ సిస్టమ్ 3డి మోడల్ ను, యంగ్ ఆరేటర్స్ క్లబ్ లో ప్రదర్శనను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విద్యార్థుల జానపద నృత్యాన్ని తిలకించి, విద్యార్థులతో మాట్లాడి వారిని మెచ్చుకొని అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా విద్యాధికారి శ్రీ గోవింద రాజు ఏయంఓ విద్యాసాగర్ సెక్టోరియల్ అధికారులు రాజేంద్ర కుమార్ శ్రీనివాస్ నాగార్జునరెడ్డి భానుప్రకాశ్ యంఈఓలు కాంప్లెక్స్ అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు



ఉపాధ్యాయులు అలోకిత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య స్కూల్ ఒడ్డుగూడెం బ్రాంచ్ నందు గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లోని శ్రీ చైతన్య స్కూల్ ఒడ్డుగూడెం బ్రాంచ్ నందు గ్రాడ్యుయేషన్ డే సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాణి మిరియాల మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు గురించి సెల్ ఫోన్ వాడకం వలన వచ్చే నష్టాల గురించి వివరించారు. ఈ సంవత్సరం మనం చేసిన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ ఆనందం ఉత్సాహం కొన్ని జ్ఞాపకాలతో నిండిన రోజు ఇది. మీ అందరినీ చూస్తుంటే ఒక్కొక్కరిలో ఒక్కొక్క ప్రత్యేకత కనిపిస్తుంది,సంవత్సర ప్రారంభంలో మీలో కొందరు కొంచెం సిగ్గుపడేవారు మరికొందరు తెలుగులో మాట్లాడేవారు ఇంకొందరు అన్నిట్లో ముందుండేవారు కానీ ఇప్పుడు అందరూ అన్నిట్లో ముందు ఉండడం నాకు చాలా గర్వంగా ఉంది అని అన్నారు. మీరందరూ నమ్మకంగా ఆసక్తిగల విద్యార్థులు గా ఉండడం నాకు చాలా సంతోషంగా ఉంది అంటూ తన హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగూడెం జోన్ ఏజీఎం జయప్రకాష్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ ముగింపు కాదు ఇది ఒక ప్రారంభం. మీరు ఎక్కువ విషయాలు నేర్చుకోవాలని, అన్నిట్లో ముందు ఉండాలని, ఎల్లప్పుడూ ఆసక్తిగా ఉండండి,ప్రశ్నలు అడగండి, సమాధానాలు వెతకండి అంతేకాక ప్రతిరోజు ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలనే ఆసక్తి మీలో ఉండాలి అని వివరించి విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు పిల్లలకు సర్టిఫికెట్లు, గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. ఈ






కార్యక్రమంలో పిపిటి జోనల్ జయశ్రీ, ప్రైమరీ ఇంచార్జ్ షామ్స్ ఇరామ్, పి.పి.టి ఇంచార్జ్ బండారు శిరీష,పాఠశాల అధ్యాపక బృందం,కొత్తగూడెం జోన్ ప్రిన్సిపాల్స్ మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల నృత్యాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బెట్టింగ్, గంజాయి నియంత్రణ పై నిఘా ఉంచాలి

సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ మార్చి 27

సిద్దిపేట క్రికెట్ బెట్టింగ్స్, గంజాయి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణచివేయాలని పోలీసు కమిషనర్ డా. అనురాధ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు కమిషనరేట్ లో పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సిద్దిపేట ఏసీపీ మధు, ఇన్ స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్ లను ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ..కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలన్నారు

ఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్



చేయాలన్నారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రావాలి వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో సీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బీ ఇన్ స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

నివాస్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో ఈరోజు పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ఉపవాసం వీరమాంపజేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ముస్లిం సోదరులు అందరూ ఎమ్మెల్యే గారినీ సన్మానించి ఇంత పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే గారికి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు నివాస్ ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు నగేష్ కుమార్ శేట్కర్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు,



రాకేష్ శేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలి మరియు ఆనంద్ స్వరూప షేట్కర్ మాజీ మున్సిపల్ చైర్మన్,దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ మండల అధ్యక్షులు, ముంతాజ్ సెట్ మాజీ ఎంపిటిసి, మొయినుద్దీన్, షారుకన్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ముస్లిం పెద్దలు మరియు యువకులు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అన్యాయన్ని కలెక్టర్, ఎమ్మెల్యేకు విన్నవించినా నిర్లక్ష్యం

పల్నాడు జిల్లా మున్సిపల్ కార్మికులుగా ఆరేళ్ల నుండి చేస్తున్న వారికి జీతాలు సరిగా ఇవ్వకపోగా అడిగిన వారిపై వివక్ష దారుణమని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి అన్నారు. పని చేసిన రోజులకు జీతంతోపాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని సందర్శించిన హనుమంతరెడ్డి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రాణాలను పణంగా పెట్టి కార్మికులు పని చేశారని, మున్సిపల్ అధికారులు చెప్పిన అన్ని విధులూ నిర్వహించారని అన్నారు.

# 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయిని డిప్యూటీ మేయర్ పదవికి పరిగణించాలి

## గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు



గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 27

కూటమి పార్టీల ఆధ్వర్యములో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ను దక్కించుకునే సందర్భములో మహిళా కార్పొరేటర్ గా, ఇప్పటివరకు జీవీఎంసీలో మంచి కార్పొరేటర్ గా పేరు ప్రఖ్యాతి సాధించుకున్న 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయిని డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా పరిగణనలోకి తీసుకుని ఆమెకు డిప్యూటీ మేయర్ గా అవకాశం ఇవ్వాలని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యములో వార్డు టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు మరియు దొమ్మేటి పెరుమాళ్ మరియు వార్డు ముఖ్య నాయకులు పెద్దలు, గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావుని కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భములో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నాకు అన్ని విషయాలు తెలుసు అని అధిష్టానం దృష్టిలో పెట్టి మంచి నిర్ణయం తీసుకునేలా చూస్తానని అన్నారు.

# భద్రాచలం ఘటన బాధాకరం: సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

## కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి:మండల అధ్యక్షులు వీరేందర్ నాయక్



నివాస్ న్యూస్ భద్రాచలం

భద్రాచలంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న 6 అంతస్తుల బిల్డింగు కుప్పకూలి కొందరు మరణించిన విషయంపై తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని గిరిజన ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున ప్రమాదం జరగడం కలచి వేసింది అని ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం మరియు లోపం వలన జరిగిందని తెలిపారు.భద్రాచలంలో జరిగిన దుర్ఘటన ఎన్నో జీవితాలు ఎందరో కుటుంబాలు శాశ్వతంగా నష్టపోయాయని నిర్మిస్తున్న భవనంలో చిక్కుకొని మరణించిన వ్యక్తుల యొక్క కుటుంబాలకు న్యాయం చేసే వాళ్ళు ఎవరంటూ ప్రశ్నించారు కచ్చితంగా ఈ పాపం ప్రభుత్వ అధికారులదేనని అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా అమాయక గిరిజనులు నివసిస్తున్నటువంటి ఏజెన్సీలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక ఉద్యోగం అదేవిధంగా వారి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ను ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లాఅధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ మండల ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పిఠాపురం నియోజకవర్గంలో శాంతిభద్రతలపై పవన్ సమీక్ష



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 27

4పోలీస్ స్టేషన్లపై ఇంటెలిజెన్స్ నివేదిక కోరిన పవన్ అవినీతి పోలీసుల వల్ల శాఖ మొత్తం చులకన అవుతుంది నేరస్తులకు అండగా ఉండే నేతలు, పోలీసులను ఉపేక్షించం –డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

# సింగిల్ టీచర్‌తో పాఠశాల కనుమరుగు: యుటిఎఫ్

శింగరాయకొండ : పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు ఉంటే ఆ పాఠశాల కనుమరుగయ్యే విధంగా తయారు చేస్తున్నారని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి శింగరాయకొండలోని దాచూరి రామిరెడ్డి అనసూయమ్మ ప్రజాసంఘాల కార్యాలయంలో శింగరాయ కొండ, పొన్నలూరు, జరుగుమల్లి, కొండేపి మండలాల యుటిఎఫ్ ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య విషయంలో ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయో అర్థం కాకుండా ఉందన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నల్లగొండ జిల్లా నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 27

మర్రూరు మాజీ సర్పంచ్ నకిరేకంటి నరేందర్ ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేశారు. ఈ నెల 21న పదో తరగతి తెలుగు-1 ప్రశ్నపత్రం లీక్ ఘటనలో బాధ్యులుగా ఇటీవల 12మందిని రిమాండ్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నారు. అయితే, నిందితుల్లో ముగ్గురు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులకు సన్నిహితులుగా పేర్కొంటూ తెలుగు స్క్రైబ్ యూట్యూబ్(వెబ్), టీ న్యూస్ ఛానెల్, తెలుగు మిర్రర్ ఛానల్స్‌లో అసత్యాలు ప్రచారం చేశారని, వాటిని కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం కన్వీనర్ కొణతం దిలీప్, ఆ పార్టీ నేత మన్నె క్రిశాంక్ తమ సోషల్ మీడియా అకౌంట్లలో ఫార్వర్డ్ చేశారని, తనపై నిందలు వేసి అవమానించారని నరేందర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పాటు కేటీఆర్‌పై ఇదే పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు నమోదయ్యాయి. మొత్తం మూడు కేసుల్లో కేటీఆర్‌తో పాటు దిలీప్, క్రిశాంక్, తెలుగు స్క్రైబ్, టీ న్యూస్ ఛానల్, తెలుగు మిర్రర్ ఛానల్స్, వాటి ఎండీలపైనా కేసులు నమోదు చేశారు. బాధ్యత గల పదవిలో ఉన్న తనకు కళంకం తెచ్చేలా దుష్ప్రచారం చేశారని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగాని రజిత ఒక కేసు పెట్టగా, కాంగ్రెస్ నాయకుడు ఉగ్గిడి శ్రీనివాస్ మరో కేసు పెట్టారు. ఈ మూడు ఫిర్యాదులను స్వీకరించి కేసులు నమోదు చేసినట్లు నకిరేకల్ సీఐ రాజశేఖర్ పేర్కొన్నారు.

# కాగ్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 27

2023-24 ఏడాది కాలంతో కలిపి గత ఐదేళ్లలో రూ.4 లక్షల 3 వేల 664 కోట్ల అప్పులు చేసినట్లు తెలిపిన కాగ్ గత ఏడాది కాలంలో 200 శాతం ఎఫ్ ఆర్ బి ఎం.పరిధి పెరిగినట్లు తెలిపిన కాగ్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై నివేదిక 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం రూ. 1,11,477 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇఫ్తార్ విందులో అబ్దుల్ అజీజ్.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 27

పవిత్ర తెలుగు దివ్య ఖురాన్ ను చంద్రబాబు కు అందచేసిన అబ్దుల్ అజీజ్. చంద్రబాబు తో కలిసి సహపంక్తి భోజనం చేసిన అబ్దుల్ అజీజ్. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ చంద్రబాబు కు పవిత్ర తెలుగు దివ్య ఖురాన్ ను అందించారు. ఆయనతో కలిసి ఉపవాస విరమణ దీక్షలో పాల్గొన్న అనంతరం అందరితో కలిసి నమాజ్ చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదనంతరం ముస్లిం సోదరులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# పోక్సో చట్టంపై ఉపాధ్యాయులకు అవగాహన

నివాస్ న్యూస్ ప్రతినిధి

చీమకుర్తి : బాలికల రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని చీమకుర్తి సిఐ ఎం.సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రధానోపాధ్యాయుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పాఠశాలల్లో బాలికలకు రక్షణ కల్పించే విధంగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి ఫోన్ ద్వారానైనా తీసుకురావాలని కోరారు. ఎంఈఓలు డివిఎల్ నరసింహారావు, కె.శివాజీ పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్లు టిఎల్ కాంతారావు, రాంబాబు, రంగారావు పాల్గొన్నారు.

# సంగారెడ్డి 'ముస్లిం రిపోర్టలకు' ఇఫ్తార్ విందు.










సంగారెడ్డి , మార్చ్ 27,నివాస్ న్యూస్...సంగారెడ్డి పట్టణంలో బుధవారం రోజు ముస్లిం రిపోర్టర్ సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చెయ్యడం జరిగినది. తెలంగాణ టైమ్స్ న్యూస్ 24 ఛానల్ వారి ఆధ్వర్యంలో 'ఈశ్వర్, ఈర్షన్ వారి మిత్ర బృందం' విందును ఏర్పాటుచేశారు. ఆహ్వానాన్ని అందుకొన్న సంగారెడ్డి ముస్లిం రిపోర్టర్ సోదరులు సరిగ్గా సయంత్రం 6.00 గంటలకు విందు స్థలానికి చేరుకొన్నారు. రిపోర్టర్ లతో పాటు స్నేహపూర్వక భావం పెంపొందించేవిదంగా టిఎన్జిఓ అధ్యక్షుడు జావీద్, షరీఫ్, రిజ్వాన్ లు పాల్గొని వారి ఆనందాన్ని రేటింపు చేశారు. సరిగ్గా 6.:03 నిమిషాలకు 'ఫాతెహా' మొదలు పెట్టి ఇఫ్తార్ ను ప్రారంభించారు. ఆ తరువాత నమాజ్ ముగించుకొని 8:00 భోజన కార్యక్రమాలు పూర్తిచేశారు. రంజాన్ మాసంలో ముస్లింలకు, క్రిస్టమస్ మాసాల్లో క్రైస్తవ సోదరులకు, విజయదశమి పండుగకు హిందూ సోదరులకు కలసి మెలసి ఎలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించడం సంతోషంగా ఉందని 'ఈశ్వర్' తెలియచేసారు. ఇఫ్తార్ విందులో ముస్లిం మైనారిటీ సోదరులతో పాటు ఇతర మిత్రులందరూ కలిసి మెలిసి పాల్గొన్నారు.

# తెలంగాణలో వరుసగా నాలుగో సారి 10వ తరగతి పేపర్ లీక్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 27

4 రోజుల్లో నాలుగో సారి పేపర్ లీక్ పరీక్షలు నిర్వహించడంలో దారుణంగా విఫలమైన విద్యాశాఖ జుక్కల్‌లో 10వ తరగతి గణిత ప్రశ్నాపత్రం లీక్.. ఏడుగురు అరెస్ట్ నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్ పేపర్ లీక్ ఘటనలు మరువక ముందే మరోసారి 10వ తరగతి పరీక్ష పేపర్ లీక్ అయింది కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి గణితం పేపర్ లోని ప్రశ్నలను కాగితంపై రాసి బయటకు పంపారు వాటికి సంబంధించిన సమాధానాల చిటీలు కూడా సెంటర్ లోని విద్యార్థులకు అందజేసి మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డారు పేపర్ లీక్ సంబంధించిన వార్త అంతా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టగా విచారణ జరిపిన అధికారులు నిజమని నిర్ధారించారు పరీక్షా కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ భీమ్, ఇన్విజిలేటర్ దీపికలను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ డీఈవో నిన్న రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు కొందరు ఉపాధ్యాయులు తమ పాఠశాలలో 100 శాతం ఫలితాలు సాధించేందుకు, ఇలా ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు బయటకు పంపి మాస్ కాపీయింగ్ కు పాల్పడేలా చేసినట్టు అధికారులు అనుమానిస్తున్నారు ఓ విద్యార్థి తండ్రి, పాఠశాలలోని వాటర్ మ్యాన్‌తో కలిసి ప్రశ్నలు లీక్ చేసి చిట్టీలు పంపగా, ఈ విషయం తెలుసుకున్న కొంతమంది మీడియా ప్రతినిధులు ఆ ప్రశ్నలు తీసుకొని సోషల్ మీడియాలో వైరల్





చేశారు ఈ వ్యవహారంలో ఇద్దరు విద్యార్థులు, ఇద్దరు మీడియా ప్రతినిధులు, విద్యార్థి తండ్రి, వాటర్ మ్యాన్, జీపీ కారోబార్ మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# చిల్లిగవ్వ కూడా కేంద్రం విదల్చలేదు

నివాస్ న్యూస్ ప్రతినిధి

వయనాడ్: కేరళలోని వయనాడ్ జిల్లాలో గతేడాది కొండ చరియలు విరిగిపడి భారీగా ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లిన ఘటన పెను విషాదం నింపిన విషయం తెలిసిందే. ఈ విపత్తు బాధితులను ఆదుకునేందుకు ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు వివిధ రూపాల్లో సాయం అందించగా ..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు చిల్లిగవ్వ సాయం కూడా అందించింది లేదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. బాధిత కుటుంబాల పునరావాసం కోసం ఎల్‌స్టోన్ టీ ఎస్టేట్ వద్ద నిర్మించనున్న మోడల్ టౌన్‌షిప్‌నకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి కె రాజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ.. వయనాడ్ కొండచరియలు విరిగి పడిన ఘటనలో బాధితులకు పునరావాసం కోసం కేంద్రం నుంచి ఇప్పటివరకు ఆర్థిక సాయం అందలేదని వెల్లడించారు. పునరావాస పనులకు కేవలం రుణం మాత్రం అందిందని.. అదీ తగినంతగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా విజయన్ ప్రస్తావించారు. కేంద్రంతో తమకు ఉన్న గత అనుభవాల నుంచి ఇంకేమీ ఆశించలేమని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మహా విపత్తులో బాధితులైన వారి కోసం పెద్ద ఎత్తున కొనసాగుతున్న పునరావస పనులు కేరళ ప్రజల ఐక్యతకు గొప్ప ఉదాహరణ



అని తెలిపారు. ప్రజా చైతన్య స్ఫూర్తిని ఏ ప్రకృతి విపత్తూ ఓడించజాలదని ఆయన అన్నారు. 'ప్రజలు మనతో ఉంటే అసాధ్యమంటూ ఏదీ ఉండదు. మనం మనుగడ సాగించగలం. ఇక్కడ కొనసాగుతున్న పునరావస పనులు ఇచ్చే సందేశమిదే' అని విజయన్ అన్నారు. వరదలు, కోవిడ్ ఇలా ఒకదాని వెంబడి ఒకటి వరుసగా ఇబ్బందులు రావడంతో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిచ్చేందుకు రాష్ట్రం పోరాడుతున్న సమయంలో ఈ ప్రకృతి విపత్తు సంభవించిందని, అయితే ఎన్ని కడగండ్లు ఎదురైనా ప్రజలంతా ఐక్యంగా నిలబడటంతో రాష్ట్రం ధీరోదాత్తంగా నిలబడిందని ఆయన పేర్కొన్నారు. వరుస కష్టాలతో తల్లడిల్లుతున్న రాష్ట్రంలో మరో విపత్తు సంభవిస్తే ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించే రుణం మినహా చిలిగవ్వ కూడా సాయం అందించలేకపోయిందని ఆయన విమర్శించారు. 'గత అనుభవాలు చూస్తే కేంద్రం నుంచి ఇంతకు మించి ఆశించలేం. ఇన్నీ రకాల ఇబ్బందుల్లోనూ పునరావస చర్యలు నిరాటకంగా కొనసాగిస్తున్నాం' అని ఆయన చెప్పారు. కాగా ఈ సందర్భంగా పునరావ పనుల్లో సహాయ సహకారాలు అందించేందుకు వీలుగా ఒక స్పాన్సర్‌షిప్ పోర్టల్‌ను ( పునరావాస బాధితుల కోసం 100 ఇళ నిర్మాణానికి గాను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రూ.20 కోట్లు, అలాగే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మరో 100 ఇళ్ల నిర్మాణానికి అవసరమ్యే నిధులను అందజేసినట్లు విజయన్ ప్రకటించారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ కింద పాఠశాల, కళాశాల విద్యార్థులు సేకరించిన రూ.10 కోట్ల మొత్తాన్ని కూడా పునరావస నిధికి అందజేసినట్లు వెల్లడించారు.

కేంద్రం ఆదుకోక పోయిన ఇలా ప్రజలంతా ఐక్యంగా మానవతతో అందిస్తున్న సహాయ, సహకారాలే పునరావస చర్యలను కొనసాగించడంలో తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. నిరు పేదలు మొదలు సంపన్న వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. చిన్నారులు సైతం తాము దాచుకున్న చిన్న చిన్న మొత్తాలను విపత్తు బాధితుల సహాయర్థం అందించి గొప్ప మానవత్వాన్ని ప్రదర్శించారని, కానీ కేంద్రానికే స్పందించే హృదయం లేకపోయిందని, రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా కేంద్రంలోని మోడీ సర్కార్ స్పందించలేదని విజయన్ అన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 27

11 రోజుల పాటు జరిగిన సమావేశాలు ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన సభ

## టీటీడీకి రూ.2.45 కోట్లు విరాళం





తిరుమల నివాస్ న్యూస్ మార్చి 27

టీటీడీ నిర్వహిస్తున్న వివిధ పథకాలకు గురువారం రూ.2.45 కోట్లు విరాళంగా అందింది. చెన్నైకు చెందిన జినేశ్వర్ ఇన్ ఫ్రా వెంచర్స్ సంస్థ టీటీడీ ఎస్ వి అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించగా, శ్రీలంకకు చెందిన ఓ దాత అన్న ప్రసాదం ట్రస్టుకు మరో రూ.కోటి విరాళంగా అందించారు. నోయిడాకు చెందిన పసిఫిక్ బీపీవో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.45 లక్షలు విరాళంగా అందించింది.


## దేవాదుల ఫేస్ 3 పంప్ హౌస్ మోటార్ ను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 27

పాల్గొన్న జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి 2026 డిసెంబర్ లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి అవుతుందన్న మంత్రి ఉత్తమ్ ఈ మోటార్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నామని వెల్లడి మరో 15 రోజుల్లో మరొక మోటార్ ను అందుబాటులోకి తీసుకొస్తామన్న మంత్రి ఉత్తమ్ కుమార్ ఇందిరమ్మ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అన్న మంత్రి పొంగులేటి గత ప్రభుత్వ తీరు వల్ల ఇప్పుడు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్య.

## సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్లు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 27

బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.97.52కోట్లు విడుదల చేసింది. స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 కింద ఈ నిధులు విడుదల చేసినట్లు మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. 'అంతర్జాతీయ ప్రమాణాలతో సూర్యలంక బీచ్ను తీర్చిదిద్దుతాం. నిధులు విడుదల చేసిన కేంద్ర మంత్రి షెకావత్కు ధన్యవాదాలు. పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు' అని మంత్రి వివరించారు.

## విడదల రజిని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిద



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 27.

విచారణను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్.

## ప్లాస్టిక్ ను ఎవరూ వాడొద్దు: మంత్రి కొండా సురేఖ



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ స్టీల్ క్యారియర్ అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'సే నో టు ప్లాస్టిక్' అనే నినాదంతో తెలంగాణ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు ఆమె జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ క్యారియర్, బట్ట సంచులను పంపిణీ చేశారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడవద్దని, పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా 'ప్లాస్టిక్ వినియోగం- ప్రమాద ఘంటికలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) మెంబర్ సెక్రటరీ రవి పాల్గొన్నారు.

## కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు మార్పు! : మంత్రి వి.శివన్‌కుట్టి



నివాస్ న్యూస్ ప్రతినిధి

తిరువనంతపురం: కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.


## భూ కేటాయింపుల కమిటీ పునర్‌నిర్మాణం



నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : జిల్లా స్థాయి భూ కేటాయింపు సమీక్షా కమిటీలను పునర్ నిర్మాణం చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన 104ను రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా గురువారం విడుదల చేశారు. జిల్లా స్థాయిలో ఉండే ఈ కమిటీ భూమి లేని నిరుపేదలకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, మిగులు భూములు కేటాయించే అంశాన్ని ఈ కమిటీ పరిశీలిస్తుంది. ఈ కమిటీకి చైర్మన్‌గా జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మెంబర్ కన్వీనర్‌గా జాయింట్ కలెక్టర్ ఉండే కమిటీలో ఆర్‌డివో/సబ్‌కలెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యే సభ్యులుగా ఉంటారు. సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్సీ ప్రత్యేక ఆహ్వానిత సభ్యులుగా ఉంటారు.

## తెలంగాణ టీచర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం






పటాన్ చేరు: మార్చ్ 27 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఉపాధ్యాయులు అనేక రకాలైన సమస్యలతో కొట్టుమిట్టారుతున్నారని, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం అవసరమైతే తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడుతుందని, కార్యకర్తలు మాట్లాడుతున్న సమయంలో మీ మీ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.కార్యవర్గ సమావేశ తీర్మాణాల మేరకే ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాల్సిన బాధ్యత మాపై ఉంటుందన్న అభిప్రాయం వెలిబుచ్చారు.ఈ సందర్భముగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి మాట్లాడుతు ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాల్సినదిగా రాష్ట్ర సంఘం పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల సాధన పట్ల చిత్తశుద్ధిని చూపని పక్షాన ప్రత్యక్ష పోరాటాని సంఘం సిద్ధంగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం సంఘ పక్షాన చేసె ఉద్యమాలను విజయవంతం చేయుటకు ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయాలని కార్యవర్గ సభ్యులకు సూచించినారు.జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు,సంఘ బాధ్యులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలొ తాము దాచుకున్న జిపిఫ్ సోమ్ము నుండి కొంత సొమ్మును పక్షాన ఉపసంహరణ, ఋణం కోసం ధరకాస్తు చేసుకుంటే నెలల తరబడి పెండింగులో ఉండడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారని, మనోవేదనకు గురైతున్నారని తమ ఆవేదనను వెలిబుచ్చారు.ఆనారోగ్యాలతో ఆసుపత్రుల పాలై వైద్యం చేయించుకున్న బిల్లులు సమర్పించి ఏండ్లతరబడి రియంబర్స్ మెంటుకోసం ఎదురుచూస్తున్న పరిస్థితులపై తమ ఆవేదనను వెలిబుచ్చారు.కామన్ సర్వీసు రూల్స్ లేక మండల విద్యాధికారి,జూనియర్ లెక్చరర్లు,డైట్ లెక్చరర్లుగా పదోన్నతులు పొందే అవకాశాలు లేక తీవ్ర మానసిక ఆందోళనతో ఉపాధ్యాయులు ఉన్నారని అయిన ప్రభుత్వాలలో కనీస స్పందన కరువవడం శోచనీయం అని తమ మనోవేదనలను వెలిబుచ్చారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి అన్ని మండలాలకు మండల విద్యాధికారి పోస్టులను,అన్ని శాసనసభ నియోజకవర్గాలకు ఉప విద్యాధికారి పోస్టుల మంజూరి చేసి ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వార నింపాలని, తద్వార ఉపాధ్యాయుల మనోవేదన తగ్గుతుందని,విద్యారంగం బలోపేతం అవుతుందని పలువురు తమ అభిప్రాయాలను తెలియజేసారు .టిటియులో పలువురు వివిధ సంఘాల నాయకులు ఆర్.యుపిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికూమార్ 70మంది తమ కార్యకర్తలతో,యస్.టి.యు.జిల్లా కార్యదర్శి బియన్ రాజు 20 మంది తమ కార్యకర్తలతో ఈ రోజు రాష్ట్ర అధ్యక్షులైన మణిపాల్ రెడ్డి సమక్షములో తమ సంఘం టిటియులో చేరినట్లు జిల్లా అధ్యక్షులు పి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంచార్జి బలవంత రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య, సహ అధ్యక్షులు శంకర్,కార్యదర్శులు రాములు,సుభాష్,మహిళ కార్యదర్శి సుమాలిని,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి మోహన్ వందన సమర్పణతో సమావేశం ముగిసిందిసందర్భముగా పలు తీర్మాణాల చేసారు. 1.పే రివిజన్ కమిటీ రిపోర్టును వెంటనే తప్పించుకొని 1.7.2023 నుండి నగదు రూపంలో చెల్లించాలి 2.పెండింగులో గల 5 డిఏ బకాయలను విడుదల చేసి నగదు రూపంలో చెల్లించాలని, 3.ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు,పెన్షనర్లకు అన్ని కార్పోరేటు ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అందించాలని, 4.ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్నిరకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని 5.రాష్ట్రంలోని అన్ని మండలాలకు మండల విద్యాధికారుల పోస్టులు మంజూరి చేసి ఉపాధ్యాయులకు పదోన్నతుల ద్వార భర్తీచేయాలని, 5.ఉపాధ్యాయులను పదోన్నతుల ద్వారా జూనియర్ కళాశాలల లెక్షరర్లుగా,డైటు కళాశాలల లెక్చరర్లులుగా బదులిచ్చారు 5.ప్రభుత్వ పాఠశాలలన్నింటికి భౌతిక వసతులు కల్పించాలని,బోధనాభ్యసన సామాగ్రిని అందించాలని 6.అన్ని ప్రాథమిక పాఠశాలలొ పూర్వ ప్రాథమిక తరగతులను ఏర్పాటు చేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని 7.అన్నిరకాల పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరి చేయాలని 8.అన్నిరకాల పాఠశాలలకు కంప్యూటర్లను అందజేసి,కంప్యూటర్ టీచర్ల నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మాణాలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు పి.ప్రసాద్, రాష్ట్ర శాఖ అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. తెలంగాణ టిచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.ప్రసాద్ ప్రారంభోపన్యాసములో ముఖ్య అతిథికి,వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులకు, జిల్లా మండల కార్యవర్గ సభ్యులకు స్వాగతం పలికినారు.

## ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల..

నివాస్ న్యూస్ ప్రతినిధి







అశ్వారావుపేట : ప్రభుత్వం పథకం ఏదైనా అమలు కు నోచుకుని సత్ఫలితాలు ఇస్తుంటే నే సమాజానికి ప్రయోజనం.ఆ పథకానికి సార్ధకత.అలాంటి పథకం మే ఈ పీఎం శ్రీ పథకం. అదలా ఉంటే పత్రికా కథనాలు కు తక్షణమే స్పందన రాకపోవచ్చు కానీ ఆ కథనం లో ఉన్న అంశం సమాజ హితం కోరేది అయితే కొంచెం జాప్యం గా అయిన ఫలితం వస్తుంది.దీనికి మంచి ఉదాహారణ ఒక పాఠశాలలో అసౌకర్యాలు లేమి పై నవతెలంగాణ వెలువరించిన కథనాలు ఆధారంగా ఆ పాఠశాలకు నేడు దండిగా నిధులు సమకూరడం తో నేడు ఆ పాఠశాల కార్పోరేట్ సొగసులు అద్దుకుని ఆహ్లాదాన్ని పంచుతుంది. దీంతో ఈ పాఠశాలలో విద్యార్థుల చేరికలు సైతం పెరిగింది. విషయానికి వస్తే నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మండలం లోని ఎంపీయూపీఎస్ నారం వారి గూడెం పాఠశాల అసౌకర్యాలు,వసతులు లేమి పై 2021 లో నవతెలంగాణ అనేక కథనాలు వెలువరించింది.దీంతో నాటి కలెక్టర్ అనుదీప్, జేసీ వెంకటేశ్వర్లు పాఠశాలను సందర్శించి హెచ్.ఎం మడకం వెంకటేశ్వర్లు ద్వారా ఎంఈఓ క్రిష్ణయ్య ను నివేదిక కోరారు.వీరి నివేదిక ఆధారంగా కలెక్టర్ అనుదీప్ ఈ పాఠశాలను 2022 - 2023 విద్యా సంవత్సరం లో మన "ఊరు - మన బడి" పథకం కు ఎంపిక చేసి భావన సముదాయం అభివృద్ధి చేసారు.2024 - 2025 లో ఇదే పాఠశాల కేంద్రప్రభుత్వ పథకం అయిన పీఎం శ్రీ (ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా) కి ఎంపిక అయింది.ఈ నిధులు దండిగా మంజూరు అవడంతో ప్రతీ గదిలో డ్యూయల్ డెస్క్ బెంచ్ లు,విద్యుత్ వెలుగులు,ఫ్యాన్ లు,గ్రీన్ బోర్డ్ లు సౌకర్యం కలిగింది.దీంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన దృశ్య శ్రవణ,ఆన్ లైన్ విద్య కోసం డిజిటల్ స్క్రీన్ సమకూర్చు కున్నారు.కిచెన్ గార్డెన్,లైబ్రరీ,పాఠశాల రక్షణ కోసం సీసీ కెమెరా రాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఒక్క సారిగా ఈ పాఠశాల రూపురేఖలే మారిపోయి కార్పోరేట్ సొగసులు అద్దు కుంది.విద్యార్ధుల సమగ్ర అభివృద్ధికి కోసం నెలకో ఈవెంట్ చొప్పున బడి బాట,ప్రపంచ వికలాంగుల దినోత్సవం,ఫీల్డ్ విజిట్,ఎక్స్పోజర్ విజిట్,ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్,యూత్ అండ్ ఎకో క్లబ్,గర్ల్ చైల్డ్ ఎన్విరాన్ మెంట్ క్లబ్,బాలికల స్వీయ రక్షణ కోసం కరాటే,ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్,ఎమినెంట్ ఎక్స్పర్ట్ టాక్స్,స్వేచ్ఛ పక్వాడ, వార్షికోత్సవం,పేరెంట్ టీచర్స్ మీటింగ్ సెలబ్రేషన్స్ ను పాఠశాల బోధనా సిబ్బంది నిర్వహిస్తున్నారు. అయితే ప్రతీ కార్యక్రమంలో ను ఈ పాఠశాల అభివృద్ధి కోసం వెలువరించిన నవతెలంగాణ కథనాలను మననం చేసుకోవడంతో పాటు పాఠశాల అభివృద్ధిలో భాగం పత్రికా కృషి కి ప్రశంసలు అందుకోవడం గర్వకారణం.

విద్యార్ధి సర్వతోముఖాభివృద్ధి దోహదం - ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్

పీఎం శ్రీ కి మండలంలో ఎంపికైన ఏకైక పాఠశాల నారం వారిగూడెం ఎంపీయూపీఎస్.ప్రస్తుతం రూ.15 లక్షలు పై చిలుకు మంజూరు అయ్యాయి.వీటితో నాలుగేండ్ల పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే లా పాఠశాలను తీర్చి దిద్దుతున్నాము.ప్రతీ కార్యక్రమాన్ని వేడుకలా నిర్వహించడంతో విద్యార్థులు మనో వికాసం పొందుతున్నారు.

## పిల్లలను వేధింపుల నుండి రక్షిద్దాం : ఆర్డీవో

నివాస్ న్యూస్ ప్రతినిధి



పెనుకొండ : పిల్లలపై జరిగే వేధింపులను గుర్తించి రక్షించడం అందరి బాధ్యత అని ఆర్డీవో ఆనంద్ కుమార్ అన్నారు. గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ,మిషన్ వాత్సల్య/డిసిపియు, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయంలోని భువనవిజయం సమావేశ భవనంలో బాల్య వివాహాలు నిలుపుదల, పిల్లలపై జరిగే అఘాయిత్యాలు, వేధింపులు, బాలల న్యాయ చట్టం అంశాలపై మహిళా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమన్నారు. ఇక్కడ బాల్య వివాహం నిలుపుదల చేస్తే కర్నాటక రాష్ట్రానికి వెళ్లి పెళ్లిళ్లు చేసుకుంటున్నారని అన్నారు. ఆడ పిల్లలలో ఆత్మ విశ్వాసం పెంపొందిస్తే బాల్య వివాహాలు తగ్గుదల పట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. సిడిపివోలు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడానికి మొదలు పెట్టినప్పుడు ముందస్తుగా తెలుసుకుని వారితో మాట్లాడితే వివాహం నిలిపి వేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

# క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ తో ఉద్యోగ అవకాశాలు...




క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 27. క్రోసూరు మండలం విప్పర్ల గ్రామం లోని ప్రభుత్వ కళాశాలలో బుధవారం ఉద్యోగ విజయోత్సవం, వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు నియామక పత్రాలు జిల్లా అధ్యాపకుల చేతులు మీద అందుజేశారు. పాలిటెక్నిక్ చదవడం వలన ఉద్యోగాలు సులువుగా లభిస్తాయని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత సెక్రటరీ కే.వీ రమణ బాబు,జి.ఏం సుధాకర్, కాలజీ ప్రిన్సిపాల్ రమాదేవి, శివారెడ్డి,అంజిరెడ్డి,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరాణిక సాంఘిక జానపద నాటికలను ప్రోత్సహించండి




అమరావతి: నివాస్ న్యూస్ ప్రతినిధి పౌరాణిక జానపద సాంఘిక నాటకాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వపరంగా ప్రత్యేకమైన సెక్టార్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రజానాట్యమండలిపల్నాడు జిల్లాప్రధానకార్యదర్శి బైరాపట్నంరామకృష్ణ కోరారు. గురువారం మండల కేంద్రమైన అమరావతిలోనే ఏపీ ప్రజానాట్య మండల కార్యాలయంలో ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రజానాట్యమంలి నీఅభివృద్ధిపరచాలనికార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆంధ్ర ప్రదేశ ప్రైవేట్ డిగ్రీ కాలేజీల రాష్ట జనరల్ సెక్రటరీ గా గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి



కావలినివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మానేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా కావలి ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంగళగిరి లోని వైష్ణవి కళ్యాణ మండపం లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 250 మంది వివిధ కాలేజీల కరస్పాండెంట్స్ హాజరై రాజ్ కుమార్ చౌదరి ని రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా ఎన్నుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ కాలేజీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన కరస్పాండెంట్లకు ధన్యవాదాలు తెలిపారు..

# కేజీవీబీ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం...



క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి క్రోసూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ సి.హెచ్ ఇందిరా ప్రియదర్శిని తెలియజేశారు. మార్చి 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఈ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఈ విద్య సంవత్సరానికిగాను 6 తరగతి ప్రవేశాకు 40 సీట్లు.. అలాగే 11 తరగతి 40 సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు. అనాథలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు (డ్రాపౌట్స్), పేద ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ, దారిద్ర్య రేఖకు దిగువున (బీపీఎల్) ఉన్న కుటుంబాలకు చెందిన బాలికలు మాత్రమే ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. దరఖాస్తులు.

# బారాషాహీద్ దర్గా రంజాన్ ఏర్పాట్లకు అధికారులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి సమీక్ష సమావేశం



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నేటి ఉదయం బారాషాహీద్ దర్గాలో రంజాన్ పండుగ ఏర్పాట్లపై నెల్లూరు నగర కమీషనర్ సూర్యతేజ, ఐఏఎస్ నగర డిఎస్పీ తో మరియు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని ఈద్గాల వద్ద మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దేవస్థానాలు, మసీదు, చర్చులు వద్ద ఫ్లెక్సీలు వద్దు. ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతింటుంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కళాకారులని ఆదుకోవాలి



క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి బైర పట్నం రామకృష్ణహా మున గోటి శ్రీనివాసరావుహా జిల్లాలో ఉన్నహా రంగస్థలం పేద కళాకారులనుహా ప్రభుత్వాలు ఆదుకోవాలని జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శిహా భైర పట్నం రామకృష్ణ నియోజవర్గ గౌరవ అధ్యక్షులుహా హామునగోటిహా శ్రీనివాసరావు అన్నారు . అమరావతి మండల కేంద్రమైనహా సిపిఐ కార్యాలయంలో గురువారం ప్రపంచ రంగస్థలం కళాకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కలను ఆనాటి నుండి ఈనాటి వరకుహా కళాభిమానం మోజుతోహా ఉచిత నాటకాలు ఇస్తూ పూటహా గడవని పరిస్థితిలో కూడా రంగస్థలం పౌరాణిక నాటకాలు ఆడుతూహా ప్రజలు మన్నెల ఉంది.హా కుటుంబాల గడవకహా కళాకారుల పరిస్థితిహా అధ్వానంగా తయారైందనిహా ప్రభుత్వాలుహా కళాకారుల పెన్షన్ ఏర్పాటు చేసిహా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజానాట్యమండలి అధ్యక్షులు జాస్తి సత్యమూర్తి,హా బత్తుల రామయ్య, గుంటూరు రాజు చిక్కాల ఉదయ శేఖర్, మన్నెం సత్యనారాయణ, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

# నాగరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఆదాల



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి ఇటీవల కాలంచేశారు. ఈ నేపథ్యంలో వారి ఉత్తరక్రియలకు నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు గురువారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లోని నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి కి మాజీ ఎంపీ ఆదాల అశ్రునివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ని పరామర్శించారు. నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి సతీమణి ఉత్తరక్రియలో పాల్గొన్నవారిలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైస్సార్సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, నాగా శ్రీనివాసులురెడ్డి, కల్లూరు లక్ష్మిరెడ్డి, షేక్ అల్లాబక్షు, బెల్లకొండ వెంకయ్య తదితరులు ఉన్నారు.

# విజ్ఞాన ప్రదర్శనలో ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ



కడప :నివాస్ న్యూస్ ప్రతినిధి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ప్రయోగాల వినూత్న పోటీల్లో కడప, రామాంజనేయ పురంలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయి విజేతలుగా నిలిచారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రాహుల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు కో-కరిక్యులర్ యాక్టివిటీస్ చాలా అవసరమన్నారు. వీటివల్ల విద్యార్థులకు చాలా వ్యక్తులతో పరిచయాలు, స్నేహాలు పెంచుకునే అవకాశం కలుగుతుందని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, వాళ్లలోని నైపుణ్యాలు మెరుగుపడతాయని ,వాళ్ళు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచనను కలిగి ఉండాలని తెలిపారు.

# కాకాని గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వం దుర్మార్గపు చర్య.

## వెలిచర్ల ధనకోటివైఎస్ఆర్సిపి జెసిఎస్ మండల కన్వీనర్



ఉలవపాడు నివాస్ న్యూస్ ప్రతినిధి గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ లో అరాచక పాలన కొనసాగుతూ ఉంది ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్న నాయకుల గొంతు నొక్కే విధంగా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్రంలోని ప్రజలందరూ బుద్ధి చెబుతారు. కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఆచరణలో పెట్టకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుంది. రాష్ట్రంలోని ప్రజలందరూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసే విధానాన్ని అందరూ గమనిస్తూనే ఉన్నారు రాష్ట్రంలోనీ మేధావులు , కమ్యూనిస్టులు ఆంధ్రలో అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగ విధానాన్ని ఖండించాలని మనవి చేసుకుంటున్నాం. ప్రభుత్వాన్ని మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టడం ఆనవాయితీ అయిపోయింది ఈ పాలన ఎంతో కాలం కొనసాగదు ప్రజలందరూ గమనిస్తున్నారని వైయస్సార్సీపి జెసిఎస్ మండల కన్వీనర్ వెలిచెర్ల ధన కోటి అన్నారు.

# నవోదయ సీటు సాధించిన లక్ష్మీపురం చిన్నారులు.







ఎటపాక, నివాస్ న్యూస్ ప్రతినిధి అల్లూరి జిల్లా మండలంలో ఐదవ తరగతి చతువుతున్న విద్యార్థులు నవోదయలో ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎంపికైన విద్యార్థినిలు ఎంపికైయ్యారు. వారిలో లక్ష్మీ పురం పంచాయతీలో గల పాలమడుగు గ్రామం ఎంపిపి పాఠశాలలో చదువుతున్న లక్ష్మీపురం గ్రామం నివాసి బండి కొండలరావు, లత దంపతుల కుమార్తె బండి లాస్య, ఎంపిపి పాఠశాల బాసవాగు గ్రామం కొల్లు అనిల్ కుమార్, నిర్మల దంపతుల కుమార్తె కొల్లు లేనిషా, కారేపల్లిలోని విద్వాన్ పాఠశాలలో చదుతున్న లక్ష్మీపురం గ్రామం పనితి మాధవరావు, స్వాతి దంపతుల కుమార్తె పనితి విన్షిక లు నవోదయ సీటు సాధించి ఆరో తరగతికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పలువురు విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

# మే 1 నాటికి నాటు సారా రహిత జిల్లాగా మార్చాలి : మంత్రి కొల్లు రవీంద్ర



కృష్ణా నివాస్ న్యూస్ ప్రతినిధి మే 1 నాటికి నాటు సారా రహిత జిల్లాగా కృష్ణా మార్చాలి అని ఏపి ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లాలో నవోదయ 2.0 కార్యక్రమాన్ని ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని సారా రహిత రాష్ట్రంగా మార్చడవే లక్ష్యంగా 2016లో తొలిసారి నవోదయం ప్రారంభించాం. 13జిల్లాల రాష్ట్రంలో 11జిల్లాలు సారా రహితంగా చేశాం. గత ఐదేళ్లు మద్యాన్ని ఏరులై పారేలా చేశారు. 2019 నాటికి ఏపీ తెలంగాణ మధ్య రెవెన్యూ వ్యత్యాసం 4వేల కోట్లు ఉండగా 2024నాటికి 40 వేల కోట్లకు చేరింది. రాష్ట్రంలో నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడం, పొరుగు రాష్ట్రాల నుండి ఎక్కువగా మద్యం అక్రమంగా దిగుమతి కావడం వలన ఆదాయం కోల్పోయాం. మరో వైపు సెబ్ పేరుతో ఎక్సైజ్ వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసింది. ఫలితంగా నిఘా కొరవడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్సైజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కన్నా పెద్దదని మొన్నటి వరకు వైసీపీలో ఉన్న వారే నేడు బయట పెట్టారు. కిళ్ళీ కొట్టులో కూడా డిజిటల్ పేమెంట్స్ ఉన్న సమయంలో మన రాష్ట్రంలో క్యాష్ అండ్ క్యారీ పేరుతో దోపిడీ చేశారు. బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు సారాకు అలవాటు పడ్డారు. కల్తీ సారా కారణంగా జంగారెడ్డి గూడెంలో 42మంది ప్రాణాలు వదిలారు. నాటు సారా తయారీలో యూరియా, బ్యాటరీ పౌడర్ లాంటివి కలుపుతున్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే ప్రజల ప్రాణాలు కాపాడగలం. నెల రోజుల్లో నాటు సారా జిల్లాగా కృష్ణా జిల్లాను మార్చి చూపిద్దాం. సారా అమ్మకాలపై దాడులు చేయడంతో పాటుగా, వ్యాపారులకు పునరావాసం కల్పిద్దాం. పేదలకు అవసరమైన స్వయం ఉపాధి కల్పించి నాటు సారా లేకుండా చేద్దాం. డీ అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు ద్వారా బాధితులకు భరోసా కల్పిద్దామని' ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నవోదయం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లు మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డి.కె.బాలాజీ ఆవిష్కరించారు. నవోదయం 2.0 కార్యక్రమం ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ డికె బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మందులతో టీబి దూరం : డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి



కడప:నివాస్ న్యూస్ ప్రతినిధి టిబి ఉన్నవారు మందులు వాడితే పూర్తిగా దూరమవుతుందని డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టీబీ ఉన్నవారికి, కుటుంబ సభ్యులకు టీబీ టెస్ట్ డోస్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42గంటల తరువాత పాజిటివ్ వస్తే టీబీ చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. నెగటివ్ వచ్చిన వారికి 3 హెచ్ పి మూడు నెలలు చికిత్స అందిస్తామని చెప్పారు. టీబీ టెస్ట్ డోస్ చేయడం వలన టీబీ వీలైనంత త్వరగా నిర్ధారణ చేసి టీబీ ని నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఎం పి హెచ్ ఎస్ రవీంద్రనాథ్, సిహెచ్ఓస్ తౌఫిక్ అలీ, ఫరూక్, ఉదయశ్రీ, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## ఈదరపల్లి జనకళ్యాణ్ టి ఐ ఆఫీస్ నందు కమ్యూనిటీ కీ స్టేక్ హెూల్డర్స్ తో అడ్వకేసీ మీటింగ్





అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి :ఈదరపల్లి జనకళ్యాణ్ టి ఐ ఆఫీస్ నందు ఏ పి శాక్స్ టి ఐ ప్రాజెక్ట్ ఇంప్లీమెంటేషన్ లో భాగంగా కమ్యూనిటీ కీ స్టేక్ హెూల్డర్స్ తో అడ్వకేసీ మీటింగ్ ను ఈదరపల్లి నందు ఉన్న జనకళ్యాణ్ టి ఐ ఆఫీస్ నందు టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ జి శ్రీను సమక్షంలో నిర్వహించటం జరిగింది.ఈ సమావేశమునకు కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 మండలాలనుండి కమ్యూనిటీ లీడర్స్, నెట్వర్క్ ఆపరేటర్స్ ఈ సమావేశంలో పాల్గొనటం జరిగింది..ముఖ్యంగా ఈ సమావేశము 2030 ఎండ్ హెచ్ ఐ విలక్షయాలను చేరుకోవటానికి లో భాగంగా కమ్యూనిటీ తో డైరెక్ట్ గా ఇండైరెక్ట్ గా క్షేత్ర స్థాయిలో ఇన్వాల్వె అయినా ముఖ్య వక్తులతో టి ఐపరంగా చేస్తున్న హెచ్ఐ వి ప్రీవెన్షన్ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సంస్థ పరంగా కమ్యూనిటీ కి అధించుచున్న కార్యక్రమాలు గురించి వివరించటం తో పాటు కమ్యూనిటీ ని హెచ్ ఐ నివారణ కార్యక్రమాలు అందించటంలో కమ్యూనిటీ కు స్టేక్ హెూల్డర్స్ సపోర్ట్ భాగస్వామ్యం ను ప్రోగ్రాము కు ఎందుకు అవసరం అన్నా అంశాలను గురించి విపులంగా చర్చించటానికి ఈ సమావేశమును ఏర్పాటు చెయ్యటం జరిగింది.ఈ సమావేశమును ఉద్దేశించి ప్రాజెక్ట్ మేనేజర్ డిస్కస్ చెయ్యటం జరిగింది. ఈ కమ్యూనిటీ అడ్వకేసీ సమావేశమునుడాక్టర్ బి ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అదనపు జిల్లా వైద్యాధికారి ఆదేశాలమేరకు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములోజనకళ్యాణ్ ఫీల్డ్ స్టాఫ్ కమ్యూనిటీ లీడర్స్ నెట్వర్క్ ఆపరేటర్స్ మొత్తం 50 మందికోనసీమజిల్లా 16 మండలాల నుండి పాల్గొనటం జరిగింది.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణ పనులు, పారిశుధ్య కార్మికుల సమస్యలు, వీధి దీపాలు వంటి అంశాల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అసెంబ్లీలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోనే పెద్ద నియోజకవర్గమని ,అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతమని ,ముంబాయి జాతీయ రహదరికి ఇరువైపులా ఉన్న భాగం ఒక వైపు రోడ్లు పూర్తి స్థాయిలో అయినవి అని, సీఎం రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ప్రాంతంలో రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేసారని,.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముంబాయి జాతీయ రహదారికి మరో వైపు గల రోడ్లకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఉషముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు, జె ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం ,నిజపేట్ రోడ్డు, గంగారాం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ అపార్టుమెంట్ వరకు నిర్మిచే లింక్ రోడ్డు వంటి రోడ్ల అభివృద్ధి చేయాలని, చాలా కాలం నుండి పెండింగ్ లోఉన్నాయి అని, అత్యధిక జనవాసం కలిగి అత్యధిక ట్రాఫిక్ కూడిన ప్రాంతాలు కావున ఈ పెండింగ్ రోడ్ల పైన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.పరిసరాలను పరిశుభ్రంగా చేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమం మరియు వారి సమస్యలను పరిష్కరించాలని, 30 – 40 సంవత్సరాలుగా పారిశుద్య కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది అని ఒక సర్కిల్ లో 550 మంది కార్మికులు ఉంటే 200 నుండి 250 మాత్రమే పనిచేస్తున్నారు అని, అన్ని ప్రాంతాలు విస్తరించి ఉన్నాయి. శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్పల్లి సర్కిల్ లలో ఎక్కడ 50 శాతం మించి పనిచేస్తాలేరు అని, గతంలో రిటైర్మెంట్ అయినవారు చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి జోనల్ స్థాయిలో అపాయింట్మెంట్ ఇచ్చేవారు.కానీ ఆ పరిస్తితులు ఇప్పుడు లేవు అని 2-3 సంవత్సరాల నుండి ఆగిపోవడం జరిగినది.



ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అపాయింట్మెంట్ చేసి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని, పరిశుభ్రత తో కూడిన మంచి ప్రాంతాలుగా తిర్చిదిద్దే కార్యక్రమంలో బాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.గత రెండు సంవత్సరాలు గా వ్యవస్థ ను మనం ప్రారంభించుకున్నాం అని బాగా పనిచేస్తుంది అని, కానీ రిపైర్ చేసే నాధుడే లేడు అని ,గతంలో సీఎం 20 కోట్ల రూపాయల నిధులు కేటాయించి కొత్త విధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగినది అని దీని ద్వారా కొంత వ్యవస్థ మెరుగైనది అని , వేల కోట్ల రూపాయలతో ఎల్ ఈ డి వ్యవస్థను ఏర్పాటు చేస్తే విధి దీపాలు పాడావుతే బాగు చేసే విధానం లేకుండ పోయింది అని, బాగు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసి విధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని, ఎలాక్ట్రిసిటీ బోర్డ్ నుండి జిహెచ్ఎంసి కి అధికారులు బదిలీ పై వస్తున్నారు.ఎస్ఈ డిఈ లెవల్ లో వస్తున్నారు. కానీ ఏఈ లెవల్ లో ఒక్క అధికారి లేకుండా పోయారు అని ఈ వ్యవస్థను పూర్తిగా మూసివేసే పరిస్థితి వచ్చింది అని , అన్ని ప్రాంతాలు చీకటి మయం అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వీధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని గాంధీ తెలియచేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడిన వివిధ అంశాలను నోట్ చేసుకున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

## నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం





నివాస్ న్యూస్ ప్రతినిధిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన గురువారం సమావేశం వాడి వేడిగా జరిగింది. సమావేశం ప్రారంభంలో వైస్ చైర్ పర్సన్ రెడ్డి హేమ సుందరి మాట్లాడుతూ తన వార్డులో షెడ్డు నిర్మించుకుంటే అక్రమ కట్టడాలని ఆపాలని టౌన్ ప్లానింగ్ అధికారి బి రాజేష్ బాబు నోటీసులు జారీ చేసి ఉన్నారు. అయితే కౌన్సిలర్ అని చూడకుండా ఏక వచనంతో తమ మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడుతూ కించపరుస్తున్నారని,కౌన్సిలర్ అంటే గౌరవం లేదా అని, ఆడియో వీడియో సాక్షాలతో సమావేశం ముందు ఉంచారు. దానికి కమిషనర్ మాట్లాడుతూ ఆయన తరపున తాను క్షమాపణ అడుగుతున్నానని కోరారు. చైర్ పర్సన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు వార్డులలోకి వెళ్ళినప్పుడు తనకు గాని, కౌన్సిలర్స్ కి గాని తెలియజేయడం లేదని, మహిళా ప్రజా ప్రతినిధి ఇంటి వద్దకు వెళ్ళినప్పుడు ఏదైనా మూమెంట్ రిజిస్టర్ మెయిన్టింగ్ చేశారా అని ప్రశ్నించారు. దానికి అధికారులు మౌనం వహించారు. టౌన్ ప్లానింగ్ అధికారి నియోజకవర్గంలోని పల్లంకురు గ్రామస్తుడు కాబట్టి లోకల్ అనే ధైర్యంతో మాట్లాడుతున్నారని పలువురు గుసగుసలాడుకున్నారు. మరో వైసీపీ కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమ కట్టడాలు నడిమి లంక నుండి మహిపాల చెరువు వరకు ఉన్నాయని వాటిని కూల్చి వేస్తారా?అని ప్రశ్నించారు. అధికారులకు ప్రజాప్రతి నిధులు అవసరం సంతకాల వరకేనని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ మాట్లాడుతూ హైవే పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీధి వీధిలైట్లు వెలగడం లేదని సమస్యలు చెబుదామంటే హైవే అధికారులు సమావేశం నకు రావడం లేదని ప్రశ్నించారు.మెప్మా ఆధ్వర్యంలో కొందరు ఆర్పీలు లోన్ ఇప్పించే వారి వద్ద నుండి 1500 రూపాయలు నగదు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. మరో కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ విష్ణాలయం వద్ద రద్దీ ఎక్కువగా ఉండటం, ట్రాఫిక్ జామ్ కావడం జరుగుతుందని. అందువల్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సగం వరకే ప్రభుత్వం లీజ్ కు ఇస్తే, ఆర్టీసీ బస్సు ను తిప్పుకోవడానికి లోపలికి అనుమతించడం గానీ, రోడ్డుపై తిరగానీయకుండా పంపించి వేస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. ట్యాక్స్ లలో ప్రతిభ కనబరిచిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేముల భాస్కర్ ని కౌన్సిలర్లు కమిషనర్ సిబ్బంది ఆయనను సత్కరించారు .రాబోయే రోజుల్లో రోజులలో స్థానిక ఎమ్మెల్యే సుబ్బరాజు సలహా మేరకు మూడున్నర ఎకరాలు మంచినీటి ట్యాంకులు ఏర్పాటుకు ఏ ఐ ఐ బి స్కీం కింద సైట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డిఓ హామీ ఇచ్చారని కమిషనర్ రవి వర్మ తెలిపారు.ఈ సమావేశంలో పలువురు అధికారులు కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపేట నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైన విళ్ల మారుతీని అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు

నివాస్ న్యూస్ ప్రతినిధి కొత్తపేట గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన విళ్ల మారుతీ ప్రసాద్ ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.పాలక మండలి సభ్యులంతా కలిసికట్టుగా పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.అభివృద్ధి కూడా గ్రామంలో పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, బండారు బుల్లితాత,మిదే ఆదినారాయణ,ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గం మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో 'పాప్ కార్న్' అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె.చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు 'బింబిసార'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది. నటిని అవుతానని అనుకోలేదని అనుకోకుండా అవకాశం రావడంతో సినిమాలు చేశానని చెప్పుకొచ్చిన సంయుక్త.. మలయాళంలో తాను చేసిన సినిమాలు మంచి గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపింది. అలాగే తెలుగులో తొలి అవకాశం 'బింబిసార'లోనే వచ్చినా.. 'భీమ్లా నాయక్' మొదట విడుదలైందని వివరించింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో ఓ సినిమా ధనుష్ తో 'సార్' మలయాళంలో ఓ పెద్ద సినిమా చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

## ఐటం పాటల్లో శ్రీలీల.. కిసిక్ బ్యూటీ కండీషన్ అప్పై!



కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. ఎంతో మంది భామలున్నా ఆ ఛాన్స్ సుకుమార్ కేవలం శ్రీలకు మాత్రమే ఇచ్చాడు. అమ్మడు కూడా ఆ నమ్మకాన్ని అంతే నిలబెట్టుకుంది. మాస్ అప్పిరియన్స్ తో కుర్రాకారు హృదయాలు దోచేసింది. కిసిక్ లాంటి పాటలు చేయాలంటే? అది శ్రీలీలతో మాత్రమే సాధ్యమవుతుందని ఒక్క పాటతోనే పాన్ ఇండియాకి చాటి చెప్పింది. పుష్ప-2 తో అంతటి సంచలనాన్ని నమోదు చేసింది. అయితే ఆ పాట తర్వాత చాలా మంది తనని ఐటం పాటల్లో నటించమని అడిగారుట. అడిగినంత పారితోషికం చెల్లించడానికి రెడీగా ఉన్నారంది శ్రీలీల. తాను ఎస్ చెప్పాలే గానీ కోట్ల రూపాయలు తన అకౌంట్ లో జమ అవుతాయని తెలిపింది. కానీ వచ్చిన చాలా అవకాశాలు ఇష్టం లేక వదులుకున్నానంది. కేవలం కొన్ని సినిమాల్లో మాత్రమే అలాంటి పాటల్లో నర్తిస్తానని...డబ్బులిస్తారని ఏ సినిమా పడితే ఆ సినిమాలో అలాంటి పాటల్లో నటించనని తెగేసి చెప్పిందిట. ఐటం పాటల్లో నటించిన తనకంటూ కొన్ని కండీషన్లు ఉన్నాయని...

వాటికి లోబడే పని చేస్తాననని తెలిపింది. జాతీయ స్థాయి చిత్రాల్లో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. అలాంటి సినిమా అవకాశాలు వస్తే వదులుకోనని తెలిపింది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు అమ్మాయిగా తనని గుర్తిస్తున్నారంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినంత మాత్రాన తెలుగు సినిమాలకు దూరమవుతానని అనుకోవద్దు. తన మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకేనని తెలిపింది. తెలుగులో పాటు ఇతర భాషల అవకాశాల్ని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందు కెళ్తానని స్పష్టం చేసింది.

## 'ఛావా' కారణంగా నాగ్‌పూర్ అల్లర్లు.. టెన్షన్‌లో నటి!

ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్న బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఇండస్ట్రీలో పలు అంశాలపై నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిప్రాయం చెబుతున్నారు. వీటిలో కొన్ని వివాదాల్ని కూడా మోసుకొస్తున్నాయి. ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. వీటిలో నాగ్‌పూర్ అల్లర్లకు 'ఛావా' సినిమానే కారణం అని ఒక ట్వీట్ లో పేర్కొనగా, మరొక ట్వీట్‌లో నటుడు కునాల్ కమ్రాను ప్రశంసిస్తూ, ఏక్‌నాథ్ షిండే కి వ్యతిరేకంగా ట్వీట్ చేయడం హాట్ టాపిగ్గా మారింది. స్వరా పోస్టులలో ఒకదానిలో "ఛావా చిత్రం రెచ్చగొట్టేది. విక్కీ కౌశల్ – నిర్మాతలు నాగ్‌పూర్ అల్లర్లకు బాధ్యులు. ఈ చిత్రాన్ని భారతదేశం అంతటా నిషేధించాలి" అని రాశారు. అదే సమయంలో రెండవ ట్వీట్‌లో "కునాల్ కమ్రా కామెడీ షో ఒక కళ" అని రాశారు. షిండే మద్దతుదారులే ఈ విధ్వంసానికి బాధ్యులు! అని కూడా ట్వీట్ లో రాసారు. ఈ రెండు ట్వీట్లు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇవి ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే నెటిజనుల నుంచి ఊహించని విమర్శలు ఎదురవ్వడంతో స్వరా తాజాగా దీనిపై స్పందించారు. ఈ ట్వీట్‌లను తాను చేయలేదని, ఇవన్నీ నకిలీ ట్వీట్లు అని పేర్కొన్నారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోండి అని కూడా స్వరా అభ్యర్థించారు ఫేక్ పోస్ట్‌లకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్‌లను స్వరా షేర్ చేసారు. మూర?పు రైటిస్టులు మళ్ళీ వారు చేయగలిగినది చేయడం ప్రారంభించారు

నివాస్ న్యూస్ సినిమా

## మాళవిక అందం పాల మీగడ సొగసు!



నటి కం మోడల్ మాళవిక శర్మ టాలీవుడ్ లో పెద్ద కెరీర్ ని ఆశిస్తున్న సంగతి తెలిసిందే. కానీ కాంపిటీషన్ లో రయ్ మని దూసుకెళ్లడానికి చాలా సమయం పడుతుందని అర్థం చేసుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పట్టా పొంది లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు నటనను వాణిజ్య ప్రకటనల రంగాన్ని విడిచిపెట్టడం లేదు.సోషల్ మీడియాల్లోనూ చాలా యాక్టివ్ గా ఉండే మాళవిక శర్మ తరచూ తన ఫోటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.